## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని డిఫెన్స్ కాలనీలో శ్రీ సపరివార సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా దేవాలయాన్ని సందర్శించి, ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్, గత వారం ఆలయ నిర్మాణం కోసం పటాన్చెరువు మాజీ సర్పంచ్, ఎండిఆర్ ఫౌండేషన్ చైర్మన్ దేవేందర్ రాజు లక్ష రూపాయల విరాళాన్ని అందించడం జరిగిందని అన్నారు. డిఫెన్స్ కాలనీలో ఉంటున్న ప్రతి ఒక్కరూ దైవ నిష్ఠతో అందరూ కలిసి పాల్గొని పండుగ వాతావరణం నెలకొల్పడం, కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అన్ని సదుపాయాలను భక్తులకు కల్పించడం సంతోషకరమని పృథ్వీరాజ్ అన్నారు.

## ముగిసిన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



**వాస్తవ నేస్తం,బొల్లారం:** పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీలో రేణుక ఎల్లమ్మ ఆలయం, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో కౌన్సిలర్ గోపాలమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కౌన్సిలర్ గోపాలమ్మ వెంకటయ్య, ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు అభినందించారు. ప్రతి ఒక్కరు దైవారాధన కలిగి ఉండాలని ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కౌన్సిలర్ గోపాలమ్మ ని, ప్రవీణ్ రెడ్డి'ని నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు విశ్వనాథ్, శ్రీను, స్వామి, శేఖర్, బీరప్ప, భాను, శ్రీనివాస్, వెంకటేష, కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి నిలయంకు బియ్యం వితరణ



**వాస్తవ నేస్తం,బోనకల్:** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయంకు విజయవాడకు చెందిన బొమ్మిన దుర్గామల్లేశ్వర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొమ్మిన యుగంధర్ రూ.15 వేల విలువచేసే 2.5 క్వింటాళ్ల బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా శాంతి నిలయం నిర్వాహకురాల్లు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ.. 2.5 క్వింటాళ్ల బియ్యం అందజేసిన బొమ్మిన యుగంధర్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యంగులకు చేయూత అందించాలని కోరారు. శాంతి నిలయానికి పలు రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు అన్నవరపు శ్రీనివాసరావు, సోను, తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు ముదిరాజ్‌కు ఘనస్వాగతం పలికిన కర్ణాటక కోలి సమాజ్ నేతలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** కర్ణాటక రాష్ట్రం చించోలి నియోజకవర్గం పర్యటనకు బయలుదేరిన మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల నుంచే కుంచారం, పోచారం, మధుగుంపూర్, శివంపూర్,లక్షమసాగర్,శివరెడ్డిపల్లి, షాదీపూర్,గ్రామాల కోలి సమాజ్ నాయకులు ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. ఎల్లపుడు మీ అభిమానని ఇలాగే ఉంచుకుంటానని అన్నారు. కోలి సమాజ్ సమస్యలపై పోరాడడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్,శంకర్,జగదీష్,పాండు,బల్లప్ప,పరశురామ్, రాము, చంద్రకర చారి, భాస్వారాజు,అశోక్,రాజు, మంతేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**వాస్తవ నేస్తం,బొల్లారం:** మున్సిపల్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ లో నివసించే రంగమ్మ మృతి చెందింది. ఇట్టి విషయం తెలుసుకున్న యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వివిఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. పేద కుటుంబానికి అండగా నిలిచిన ఫౌండేషన్ సభ్యులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వెంకీ , రమేష్, కృష్ణ, బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల పాత్ర మర్చిపోలేదని: ఏంఆర్పీఎస్

## ఏంఆర్పీఎస్ ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం

వాస్తవ నేస్తం,కోటగిరి: మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉమ్మడి కొటగిరి మండల ఏంఆర్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మండల పాత్రికేయులకు శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సి వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటానికి అన్నివేళలా సహాయ సహకారలు అందించి తమ విజయంలో పాత్రికేయుల పాత్ర మర్చిపోలేదని గుర్తుచేశారు. తమ కలంతో ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం చూపిన ఘనత పాత్రికేయులది అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజక వర్గ ఏంఆర్పీఎస్ అధ్యక్షులు సోంపూర్ పోచిరాం, రాష్ట్ర ఏంఆర్పీఎస్ ప్రచార కార్యదర్శి కన్నం దవులయ్య, ఏంఆర్పీఎస్ సీనియర్ నాయకులు వాగ్మరే ఆనంద్, నాగయ్య, మండల ఏంఆర్పీఎస్ ఉపాధ్యక్షులు డ్రైవర్ సాయిలు, టాక్లి గ్రామ అధ్యక్షులు కండేలా గంగాధర్,సోంపుర్ గ్రామ అధ్యక్షులు సాయినాథ్,బురే శంకర్,రాజేష్, మెత్రి జలయ్య,దండు గంగారాం, మల్లి



శ్రీను,నర్సింలు,సంజీవ్,రాజేందర్,భూమేశ్,వినోద్, పాత్రికేయ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు

## స్వీట్ హౌస్ ని ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి కోలాన్ బాల్ రెడ్డి



**వాస్తవ నేస్తం,జిన్నారం:** మండలంలోని గడ్డపోతారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి స్వీట్ హౌస్ షాప్ ని మాజీ జెడ్పిటిసి కోలాన్ బాల్ రెడ్డి ప్రారంభించారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ జనాభాయి, మాజీ సర్పంచ్ ఎంపీ అశోక్ ముదిరాజ్, మాజీ చైర్మన్ ఎంపీ మాణిక్ రావు ముదిరాజ్, ఎన్ఎంఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు కృష్ణమోహన్ ముదిరాజ్, లక్ష్మణ్ రావు,ముదిరాజ్,లాయర్ కె ప్రదీప్ ముదిరాజ్,ఎం సుభాష్ ముదిరాజ్, కొర్లకుంట రాజు ఏ బాలయ్య ముదిరాజ్, ముదిరాజ్, కోమటి శ్రీనివాస్, బీరప్ప యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి

**నూతన కోర్టు భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి**

**హైకోర్టు న్యాయమూర్తి వినోద్ కుమార్**





**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** బోథ్ మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు, రెసిడెన్షియల్ భవనాలకు నిర్మాణానికి ఆదివారం హైకోర్టు న్యాయమూర్తులు వినోద్ కుమార్, సుజన, లక్ష్మణ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు, జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల ద్వారా గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మేళ తాళాలతో వెళ్లి శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైకోర్టు న్యాయమూర్తి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ లో జూనియర్ సివిల్ కోర్టు భవనం, రెసిడెన్షియల్ భవన నిర్మాణం చేపట్టడం ఎంతో శుభ సూచకమని అన్నారు. ఈ నిర్మాణ పనులను ఏడాది లోపు పూర్తి చేయాలనీ అన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను అందరి సహకారంతో పూర్తి చేయాలనీ అన్నారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. హైకోర్టు న్యాయమూర్తులతో భూమి పూజ చేయడం సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శుభాష్ చందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, లాయర్లు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం



**వాస్తవ నేస్తం, జిన్నారం:** మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమయోధుల విగ్రహాలకు బీజేపీ నాయకులు నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. ఆనాడు ఆంగ్లేయులతో తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర సమరయోధులు పోరాటం చేసి మనకు స్వాతంత్రం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా ఉపఅధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, నాయకులు దోమడుగు రమేష్, జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పూడూరు సుధాకర్, లక్ష్మణ్, సీతరాజు, దేవుని గారి రాములు, వీరేశం, ప్రవీన్, వెంకటేశం, కోరబోయిన నర్సింలు, దుర్గేష్, ఆంజనేయులు, డబ్బు బిక్షపతి, డబ్బు రాజు తదితరులు పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com